ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 21.03.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ నుంచి ప్లస్ టూ విధానాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. ముస్లిం సోదరులు రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఈదుల్ ఫితర్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు.
3. సంగారెడ్డి జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ను ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు.
4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు ఉరుములు మెరుపులతో కూడిన ఒక మోస్తరు వర్షాలు పడవచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది.

-----------------------------

**సీఎం-విద్య**

రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ నుంచి ప్లస్ టూ విధానాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. పదవ తరగతి తరువాత చదువు మానివేస్తున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రదిపాదన చేశామని ఆయన నిన్న హైదరాబాద్ లో విలేకరులకు చెప్పారు. విద్యా కమిషన్ సిఫార్సులపై కేశవరావు కమిటీ ప్రజాభిప్రాయ నివేదికను అందించిన తరువాతే ఆ సిఫార్సుల అమలు అంశాన్ని పరిశీలిస్తామని ఆయన చెప్పారు. దేశంలోని అనేక రాష్ట్రాలు ఇప్పటికే ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయన అన్నారు. పాఠశాలల బస్సులు, ఇతర వాహనాలకు ఫిట్ నెస్ ను

పరీక్షలను తప్పనిసరిగా చేయించాలని, ప్రజారవాణా, సరకుకుల రవాణా వాహనాల డ్రైవర్లు విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రహదారులపై నిర్మాణ వ్యర్థాలు, చెత్తవేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఇలా ఉండగా, ప్లస్ టూ విధానం అమలులోకి వస్తే పదవ తరగతి పరీక్షలు రద్దవుతాయన్న ప్రచారం అవాస్తమని విద్యా కమిషన్ ఓఎస్డీ జీనత్ స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష రద్దుకు, ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ బోర్డునలు విలీనానికే విద్యా కమిషన్ సిఫార్సు చేసిందని వివరించారు.

డెస్క్

--------------------------------

**మూసీ ప్రక్షాళన-సీఎం**

మూసీ నది ప్రక్షాళన,అభివృద్ధి అంశంలో ప్రభుత్వం ముందుకు వెళుతుందని, ఈ సందర్భంగా నష్టపోయేవారికి ప్రభుత్వం మేలు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గండిపేట నుంచి లంగర్ హౌస్ వరకు నదీ గర్భం నుంచి ఇరువైపుల 50 మీటర్లు, హిమాయత్ సాగర్ నుంచి లంగర్ హౌస్ వరకు 130 మీటర్ల వంతున సరిహద్దులు నిర్ణయించినట్లు వివరించారు. డీపీఆర్ పూర్తయిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి నిన్న విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల రేషన్ కార్డుదారులకు 'ఇందిరా కుటుంబ జీవిత బీమా' వర్తిస్తుందని చెప్పారు.

డెస్క్

----------------------------

**రంజాన్**

రాష్ట్రంలో ముస్లిం సోదరులు ఈ రోజు ఈదుల్ ఫితర్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. రంజాన్ మాసం చివరి శుక్రవారం నాడు నిన్న సాయంత్రం 6 గంటల 46 నిమిషాలకు నెలవంక దర్శనమిచ్చింది. రంజాన్ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభకాంక్షలు తెలిపారు.పవిత్ర ఖురాన్ బోధనలు సమాజాన్ని సన్మార్గంలో నడుపుతూ కరుణ, మానవత్వాలకు మార్గదర్శంకగా నిలిచాయని గవర్నర్ తమసందేశంలో పేర్కొన్నారు. మత సామరస్యానికి, లౌకిక వాదానికి రంజాన్ ప్రతీక అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ మాసంలో జరిపే ప్రార్థనలు, కఠోర ఉపవాసదీక్షలు,దానధర్మాలు ఆదర్శ ప్రాయమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖరరావు కూడా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

రాజధానిలో చారిత్రాత్మక మీర్ ఆలం ఈద్గాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రంజాన్ పర్వదిన వేడుకలు జరుగుతున్నాయి. మీర్ ఆలం ఈద్గా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముఖ్యంగా బహదూర్పురా, జూపార్క్, కాలాపత్తర్, పురానాపూల్, శాస్త్రిపురం మార్గాల్లో వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని అధికారులు సూచించారు.

**డెస్క్....పీటీసీ-హైదరాబాద్**

-----------------------------

**రంజాన్**

రంజాన్ పురస్కరించుకుని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. వికారాబాద్ లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. తాండూర్ లో జరిగిన ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లాలో రంజాన్ వేడుకల్లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వరంగల్ లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. పేద ముస్లింల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు ఈ సందర్భంగా చెప్పారు.

**పీటీసీలు, వికారాబాద్, మంచిర్యాల, నల్గొండ, వరంగల్**

----------------------------------

**రంజాన్ –సంగారెడ్డి**

సంగారెడ్డిలో రంజాన్ ను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దాతృత్వం, సహనం, సోదరభావానికి రంజాన్ మాసం ప్రతీక అని మంత్రి పేర్కొన్నారు.

**రంజాన్-జగిత్యాల**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ధర్మపురిలోని ప్రత్యేక ప్రార్థనలలో సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

**రంజాన్- రాజన్న**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు .వేములవాడ ఈద్గాలోప్రార్థనల్లో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పాల్గొన్నారు.

**రంజాన్-కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. కొత్తగూడెం రైటర్ బస్తీలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో అందరూ శాంతి సామరస్యాలతో పయనించాలంటూ పరస్పరం అభినందనలు తెలపుకున్నారు.

**పీటీసీలు...సంగారెడ్డి, జగిత్యాల, రాజన్న, భద్రాద్రి**

------------------------

**శ్రీరామనవమి**

భద్రాద్రిలో శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం సమగ్ర అభివృద్ధిపై సహచర మంత్రులు, అధికారులతో నిన్న సచివాలయంలో సమీక్షించారు. ఈ నెల 27న స్వామి వారి కల్యాణం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు. ఆ మరునాడు మహాపట్టాభిషే కోత్సవానికి గవర్నర్ శివప్రతాప్ శుక్లా హాజరవుతారు. మంత్రులు పొంగులేటి

శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, వాకిటి శ్రీహరి, ఎంపీ బలరా నాయక్ ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

**డెస్క్**

----------------------------

**డిజిటల్ హెల్త్ ప్రొఫైల్**

సంగారెడ్డి జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ను ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు. జీజీహెచ్, జోగిపేట్, పటాన్ చెరు ఏరియా ఆసుపత్రులు, సదాశివపేట సీహెచ్సీతో పాటు సంగారెడ్డి డివిజన్ పరిధిలోని 15 పీహెచ్సీలలో ఈ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ ఏర్పాట్లు ఎల్లుండికి పూర్తవుతాయని అన్నారు. ఈ విధానం కింద రోగుల పూర్తి వైద్య వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేస్తారని చెప్పారు. రోగి ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ఓపీ, ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాల్లో రోగి వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**పీటీసీ...సంగారెడ్డి**

----------------------------

**ఎస్ఎల్ బీసీ-ఉత్తమ్**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ- ఎస్ఎల్ బీసీ- తవ్వకం పనులు వేగం పుంజుకుంటున్నాయని జనవనరలు శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. గత ఏడాది ఫిబ్రవరిలో పైకప్పు కూలి నిలిచిపోయిన పనులు పునః ప్రారంభమవుతున్నాయని, ప్రపంచంలోనే అత్యంత పొడవైన ఈ సొరంగం పనులపై భద్రతాప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఎస్ఎల్ బీసీ, డిండి, అచ్చంపై బ్రాంచ్ కాలువల పనులపై ఆయన నిన్న సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షించారు.

**డెస్క్**

---------------------------

**సూర్యఘర్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల లో ఒక్కొక్క వాహనం ఏర్పా టు చేసి జిల్లాను ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి జనపై అవగాహన కలిగిస్తున్నట్టు తెలంగాణ రెడ్కో ఉమ్మడి జిల్లా డిస్ట్రిక్ట్ మేనేజర్ దురిశెట్టి మనోహర్ తెలిపారు. ఈ పథకం వలన పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థికంగాను లబ్ధి పొందవచ్చని ఈ రోజు అన్నారు. ఆయన ఆకాశవాణితతో మాట్లాడుతూ....

**బైట్ - దురిశెట్టి మనోహర్**

**పీటీసీ...కరీంనగర్**

-----------------------------

**పొంగులేటి**

విపత్తులను సత్వరం, సమర్థంగా ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్-ఎస్ఐడీఎం- ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు అన్నవిభాగాలు సమన్వయంతో పనిచేయాలని,అందుకు ఒకే విధమైన శిక్షణ అవసరమని నిన్న నిర్వహించిన సమీక్ష సమావేశంలో అన్నారు.

**డెస్క్**

--------------------------------

**మానవ అక్రమ రవాణా కేసు**

ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది సెప్టెంబర్ లో నమోదైన మహిళల అక్రమ రవాణా కేసును ఛేదించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. మంచిరాల జిల్లా కిష్టంపేటకు చెందిన ఇద్దరు మహిళలను మధ్య ప్రదేశ్ కు బలవంతంగా తరలించి పెళ్లి చేశారని పోలీసులు చెప్పారు.

**పీటీసీ...ఆసిఫాబాద్**

---------------------------------

**కారిడార్..భూసేకరణ**

సికింద్రాబాద్ పారడైజ్ కూడలి నుంచి డెయిరీ ఫాం వరకు తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్ భూసేకరణ ప్రక్రియ వేగవంతమైందని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి తెలిపారు. భూసేకరణకు సంబంధించి పరిహారం విషయంలో యజమానుల అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని నిన్న భూయజమానులతో జరిగిన సమావేశంలో చెప్పారు.

**పీటీసీ.....హైదరాబాద్**

-----------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో ఈ రోజు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడవచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.జంట నగరాల్లోని పలు ప్రాంతాల్లో ఈ ఉదయం చిరుజల్లులు పడ్డాయి. కాగా, వచ్చే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి నుంచి రెండు,మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని ఆ కేంద్రం తెలిపింది.

**డెస్క్**

--------------------------------

**పదవతరగతి పరీక్షలు..సెల్ ఫోన్లు**

పదవ తరగతి పరీక్షల కేంద్రాలోకి ఇన్విజిలేటర్లు సహా ఇతర సిబ్బంది మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ మరోసారి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లాలో వాట్సప్ ద్వారా ప్రశ్నపత్రాలు బయటికి వచ్చాయన్న ఆరోపణల నేపథ్యంలో ఆయన నిన్న జిల్లా విద్యాశాఖాధికారుతలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**డెస్క్**